క్లుప్తంగా

అహింసే ఆయుధం.. అందరికీ ఆదర్శం

ఎస్పీ కార్యాలయంలో జాతిపితకు నివాళి


జాతిపితకు నివాళులు అర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ, పోలీసు అధికారులు

రాయచోటి : శాంతి, అహింసే ఆయుధాలుగా చేసుకొని ప్రపంచానికి మార్గదర్శకులుగా మారిన జాతిపితకు అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ విఠల్ రావు, పోలీసులు ఘన నివాళులర్పించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఏఎస్పీ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, అహింసావాది జాతిపిత మహాత్మా గాంధీ అని, అహింసనే ఆయుధంగా చేసుకొని బ్రిటీష్ వారిని ఎదురించి భారతదేశానికి స్వాతంత్ర్యం అందించి ప్రపంచ చరిత్రలో గొప్ప వ్యక్తిగా జాతిపిత నిలిచారన్నారు. ఇందులో ఏఆర్‌డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఏఏఓ కృష్ణుడు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి


మాట్లాడుతున్న సర్పంచ్ ముసల్‌రెడ్డి

చిన్నమండెం : మండలంలోని వండాడి గ్రామ పంచాయతీ అభివృద్ధికి అధికారులతోపాటు ప్రజలు సహకరించాలని సర్పంచ్ ముసల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వండాడి గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలతో చర్చించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి రూ. లక్ష ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న సాయివికాస్ రెడ్డి

ఓబులవారిపల్లె : నియోజకవర్గంలోని పలువురికి వైద్య ఖర్చులు నిమిత్తం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. పెనగలూరు మండలం వెలగచర్ల గ్రామానికి చెందిన దేవా అనే చిన్నారికి వైద్యం కోసం రూ. 25 వేలు, మంగంపేట పంచాయతీ అయ్యప్పరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నారదాసు వెంకటేష్ చేయి ఆపరేషన్‌కు రూ. 25 వేలు, మంగంపేట కాపుపల్లికి చెందిన ఎన్.నరసింహులు తలకు గాయం కాగా చికిత్స నిమిత్తం రూ. 25 వేలు, ఓబులవారిపల్లి మండలం అయ్యలరాజుపల్లి గ్రామానికి చెందిన జె.పెంచలయ్య వైద్యానికి రూ. 25 వేలను చెక్కులను ముక్కా సాయివికాస్ రెడ్డి అందించారు.

మానవత ఆధ్వర్యంలో..

లక్కిరెడ్డిపల్లె : గాంధీ జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లివర్, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు రూ. 6 వేలు ఆర్థిక సహాయం అందించారు. బి.శ్రీనివాసులు ఆచారికి మానవత సేవాసంస్థ రూ. 3 వేలు, వై.ప్రసాద్ యాదవ్‌కు రూ. 1000లు, వివి రమణరావుకు రూ. 1000లు, ఎం.రాముడుకు రూ. 1000ను అందించారు.

ముదిరాజ్ సంఘం చేయూత

పెనగలూరు : మండలంలోని నారాయణ నెల్లూరు వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆటో డ్రైవర్ గిరీష్ కుమార్ కుటుంబ సభ్యులకు ముదిరాజ్ సంఘం తరపున రూ. 25 వేలు నగదును అందించినట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో సింగారెడ్డిపల్లి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ గుండ్లూరు శివ, మల్లి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ గుండ్లూరు ఈశ్వరయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రి నరసింహులు, వెంకటేషు పాల్గొన్నారు.

హాకీ నూతన కార్యవర్గం ఎంపిక

మదనపల్లె సిటీ : స్థానిక ఇండియన్ యూనియన్ క్లబ్‌లో సోమవారం అన్నమయ్య హాకీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియకు సీనియర్ న్యాయవాది జయనారాయణరెడ్డి, హాకీ ఏపీ అబ్జర్వర్ థామస్ పీటర్ పర్యవేక్షించారు. నూతన అధ్యక్షుడిగా పి.వి.ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కామకోటి ప్రసాదరావు, జీపీ రాజు, కార్యదర్శిగా సాయిశేఖర్, జనరల్ సెక్రటరీగా శివప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా సి.జలజ, నౌషాద్, కోశాధికారిగా పాలగిరి ప్రసాద్‌రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గసభ్యులుగా పవన్‌కుమార్, హితేష్‌రావు, హరినాథ్‌బాబు, అడ్వైజర్లుగా మనోహర్, భద్రయ్య, ఎస్.శివశంకర్‌లను ఎన్నుకున్నారు.

మహాత్ముడి మార్గమే మనందరికి ఆదర్శం

- ఆయన అడుగుజాడల్లో ప్రతి యువకుడు నడవాలి
- ఘనంగా మహాత్ముడి 154వ జయంతి
- నివాళి అర్పించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు


రాజంపేట: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి


రాజంపేట టౌన్: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆకేపాటి, పోలా


రైల్వేకోడూరు: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల


లక్కిరెడ్డిపల్లె: నివాళి అర్పిస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

రైల్వేకోడూరు : జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచానికి చాటిచెప్పిన అహింసా మార్గమే మనందరికి ఆదర్శమార్గం కావాలని ప్రతి యువకుడు ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాభ్యుదయానికి పాటుపడాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక టోల్‌గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యాన్ని అహింసా మార్గంతో తెచ్చి మనందరిని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేశారన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ఆయన భావాలను నేటి యువతరం ఎంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మహాత్ముడు కలలు కన్న స్వరాజ్యాన్ని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అనంతరం భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆదర్శప్రాయుడు మహాత్మా గాంధీ

రాయచోటి అర్బన్ : అహింసాయుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్య సాధన కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహాత్మా గాంధీ అందరికి ఆదర్శప్రాయుడని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లతో కలసి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహమ్మద్ అనే దివ్యాంగుడికి కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో కలసి మున్సిపల్ చైర్మన్ ట్రై సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌస్‌ఖాన్, కొలిమి ఛాన్‌బాషా, ఈశ్వర్‌ప్రసాద్, రౌనఖ్ హుస్సేన్, వైఎస్ఆర్‌సిపి నేతలు ఫయాజ్ అహమ్మద్, బుజ్జిబాబు, జానం రవీంద్ర, ఖాదర్‌వలీ, ఆనందరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఆర్ఐ మల్లికార్జున, మున్సిపల్, సచివాలయంల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలానే సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అహింసతో భారతీయుల్లో స్ఫూర్తి నింపారు: జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

రాజంపేట టౌన్ : అహింస, సత్యాగ్రహం అనే మార్గాల ద్వారా జాతిపిత ప్రతి భారతీయుడిలో స్ఫూర్తి నింపారని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి ఆకేపాటి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, మాట్లాడారు. గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామసచివాలయాల ద్వారా సాకారం చేశారన్నారు. యువత గాంధీ చూపిన బాటలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గ్రంథే సత్యనారాయణ, వడ్డే రమణ తదితరులు పాల్గొన్నారు. అలానే స్థానిక బీజేపీ కార్యాలయంలో పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు ఆదినారాయణ, జకే. నాగరాజు, పీ.రమణ, తోట నగేష్ పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం : ఎమ్మెల్యే మేడా

రాజంపేట : మహాత్మా గాంధీ కలలు కన్న స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాధ్యమైందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం తిరుపతిలోని ఆయన గృహంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా స్వరాజ్యం సాకారమైందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుందానెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, పాలగిరిమల్లికార్జునరెడ్డి, సర్పంచి శ్రీనువాసులరెడ్డి, మధుసూదనరెడ్డి, వజ్రశేఖర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలానే రాజంపేట మేడా భవన్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : పుల్లంపేట మండలంలో సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్ముడు దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ముత్తయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రిజ్వాన్, పెంచలయ్య, బోగా పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలిలో..

చిట్వేలి : అన్నమయ్య జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంఈఓ కార్యాలయం ఆవరణలో సభ్యులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పలువురు సభ్యులు గాంధీజీ సేవలను కొనియాడారు. స్థానిక జెడ్పీ పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ చొడవరం సురేంద్రరెడ్డి, అధ్యక్షుడు సాయిరాం, కార్యదర్శి మునిరావు, అడ్వైజరీ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మగాంధీకి ఘన నివాళి

ఓబులవారిపల్లె : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండలవ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. కొర్లకుంట సచివాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభలో వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధి పనులకు సంబంధించి సమస్యలను ప్రజలు సభ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కొర్లకుంట సర్పంచ్ కె సావిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శి రఘురాంరాజు, వెంకటేష్, గ్రామాల ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీల అడుగుజాడల్లో నడుద్దాం

సంబేపల్లె : భారతజాతి గుండె చప్పుళ్ళు అయిన మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీల అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ అవుల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీల జయంతి సందర్భంగా సంబేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో గాంధీ 154వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ దస్తగిరి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వార్డు మెంబర్ సైమన్, రవి ఆచారి, శ్రీధర్ రెడ్డి, మానవత సభ్యులు పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పంచాయతీ సర్కిల్‌లో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మగాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మహమ్మద్ జహీర్, పోలీసు సిబ్బంది గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. బస్టాండ్ వద్ద గల మహాత్మగాంధీ విగ్రహానికి డాక్టర్ అరిగె రాంప్రసాద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో హిమగిరినాథ్ యాదవ్, ఎం.బలూరు నరసింహస్వామి, హెచ్.నాగరాజారావు, వేపగుంట స్వామిజీ, కమాల్ బాషా, అజ్మత్ అలీ, గురు ప్రసాద్ పాల్గొన్నారు.


సంబేపల్లె: నివాళులర్పిస్తున్న నాయకులు


రాయచోటి అర్బన్: ట్రై సైకిల్‌ను అందజేస్తున్న దృశ్యం


ఓబులవారిపల్లె: నివాళులర్పిస్తున్న సాయికిషోర్ రెడ్డి


చిట్వేలి: పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

నేడు నాగిరెడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

నందలూరు (రాజంపేట) : నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అరవపల్లి గ్రౌండ్‌లో మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొననున్నారన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాలుర వసతి గృహం తనిఖీ


విద్యార్థులకు గాంధీ గురించి వివరిస్తున్న అధికారి జాకీర్ హుస్సేన్

గాలివీడు : మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సోమవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ తనిఖీ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు గాంధీ జీవిత చరిత్రను తెలియజేశారు. హాస్టల్‌లో పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త రహిత పర్యావరణానికి కృషి


స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు, గ్రామస్తులు

గాలివీడు : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శెట్టివారిపల్లె వార్డులో సోమవారం కాలుష్య రహిత సమాజం కావాలని గాలివీడు ఉప సర్పంచ్ తంగాల వెంకటరత్నం స్థానికులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, చెత్త రహిత పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం చెత్త వేసే చోటు తొలగించి పల్లె దిగువ ప్రాంతంలో చెత్త వేయుటకు సిమెంటు తొట్లను త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. ఊరి మధ్యలో చెత వేయడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని, అదే చోటును పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అక్కడ కూర్చోడవడానికి పార్కింగ్ చైర్స్‌ను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ కృష్ణయ్య, స్థానికులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి


రాజంపేట రూరల్: మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపున్న జర్నలిస్టులు


రాయచోటి అర్బన్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

రాయచోటి అర్బన్ : సమస్యల పరిష్కారంలో పాలకులు అలసత్వాన్ని వీడి వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ జి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సేవ్ జర్నలిజం డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జర్నలిస్టులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లపట్టాలు, అక్రిడేషన్లు మంజూరు చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మస్తాన్‌వలీ, శివయ్య, నాగయ్య, కుమార్, మునెయ్య, వెంకట్రామరాజు, రవిరాజు, సునీల్, రామచంద్ర, తిరుపాల్ నాయక్, ఈశ్వరయ్య, రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మరో కార్యక్రమంలో తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ ఐసీడీఎస్ కార్యకర్తలు మహాత్మా గాంధీ విగ్రహానికి విన్నవించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్ళు బంగారు పాప, అరుణ, విజయ, హాజీరా, నసీబ్‌జాన్, సుబ్బమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

రాజంపేట రూరల్ : జర్నలిస్టులు ఎదొర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. స్థానిక గాంధీవీధిలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సోమవారం రాత్రి 'సేవ్ జర్నలిజం' నినాదంతో ఏపీయూడబ్ల్యూజే నాయకులు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న, దౌర్జన్యాలను అడ్డుకోవాలని తెలియజేశారు. నిరసనలో ఏపీయుడబ్ల్యూజే నాయకులు కళాంజలి అప్పారావు, సుబ్బనరసింహులు, జీవీకే రాయులు, బచోటి బాస్కర్, తుపాకుల సురేష్, మందా శివయ్య, కార్తీక్, దుర్గయ్య, సునీల్ అలీషేర్, ఏపీయుడబ్ల్యూజేఎఫ్ నాయకులు గాడి అశోక్‌కుమార్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

మెకానిక్‌లు ఐకమత్యంగా ఉండాలి

రాయచోటి టౌన్ : అందరూ కలసిమెలసి ఐకమత్యంగా ఉండాలని టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దాయినేని ధర్మ అన్నారు. రాయచోటిలో అన్నమయ్య జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గంతోపాటు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ద్విచక్రవాహనం మరమ్మతుకు లోనైతే ఎంతో నేర్పుతో తిరిగి రిపేరు చేసి రోడ్డెకించే బాధ్యత మెకానిక్ తీసుకుంటాడన్నారు. మెకానిక్‌లు అందరూ కలసికట్టుగా ఉంటూ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని చెప్పారు. అనంతరం రాష్ట్ర నాయకులను సన్మానించారు. అలాగే అన్నమయ్య జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. రాయచోటి అధ్యక్షుడిగా హబీబుల్లా, ఉపాధ్యక్షుడిగా ఆనందనాయుడు, సెక్రటరీ షౌకత్, జాయింట్ సెక్రటరీ మహమ్మద్, షరీఫ్, సలీం, మహబూబ్ బాషా, ట్రెజరర్ ఆయాస్‌లను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆసీఫ్ ఆలీ, మస్తాన్, మీసాల బాబ్జి, షరీఫ్‌లు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న మెకానిక్‌లు

ఖైదీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి


రాజంపేట సబ్‌జైలులో ఖైదీలకు స్వీట్లు పంపిణీ చేస్తున్న జడ్జి కె.లత

రాజంపేట : ఖైదీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించే నేపథ్యంలోనే గాంధీ జయంతి రోజున ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జూనియర్ సివిల్ జడ్జి కె.లత అన్నారు. సోమవారం రాజంపేట సబ్‌జైలులో గాంధీ జయంతి సందర్భంగా ఖైదీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనుషుల్లో ఎప్పుడో ఒకప్పుడు మార్పురావాలని, ఆ మార్పు ఇప్పుడే రావాలని ఖైదీలను దృష్టిలో ఉంచుకొని పేర్కొన్నారు. జైలులో ఉన్న ఖైదీలకు నిబంధనల ప్రకారం అమలు చేయాల్సిన వాటిపై పర్యవేక్షణ అవసరమన్నారు. అనంతరం ఖైదీల సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనాలు మెను ప్రకారం పెడుతున్నారా ప్రశ్నించారు. తమ సమస్యలను నిర్భయంగా చెప్పాలని ఖైదీలకు ఆమె సూచించారు. జైలులో వసతి, సౌకర్యాలు గురించి వివరించాలన్నారు. సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. జైలు నుంచి బయటికి వెళ్లేవారు మంచిమార్పుతో వెళ్లాలని కోరారు. కార్యక్రమలలో జైలు సిబ్బంది, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా

నందలూరు (రాజంపేట) : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, హైకోర్టు ఆదేశాల మేరకు సోమవారం జూనియర్ సివిల్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి కె.లత ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు, న్యాయవాదులు సుబ్బరామయ్య, పోలీసులు, కోర్టు సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

క్షణికావేశంలో చేసే తప్పుల వలన జీవితాలు నాశనం

రాయచోటి టౌన్ : జైలుకు వచ్చే వారిలో చాలా మంది క్షణికావేశంతో చేసిన తప్పుల వలనేనని 1వ అడిషనల్ మెజిస్ట్రేట్ జడ్జి డాక్టర్ శారద అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని రాయచోటి పట్టణంలో ఉన్న సబ్‌జైల్‌ను సందర్శించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నిందితులు ఉన్న నిందితులను పలకరించి వారితో మాట్లాడారు. ఇక్కడ మంచి సత్ప్రవర్తనతో పొంది బయటకు వెళ్లాలని తరువాత ఇలాంటి తప్పులు కానీ పొరపాట్లు కానీ చేయరాదని సూచించారు. అనంతరం వారికి స్వీట్లు పంచిపెట్టారు.

దసరా ఉత్సవం.. ఏర్పాట్లు ముమ్మరం

- ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్న అలంకరణ పనులు
- 15 నుంచి దేవీ నవరాత్రులు ప్రారంభం


వాసవీకన్యకాపరమేశ్వరీదేవి మూలవిరాట్


అమ్మవారిశాల ముఖద్వారం వద్ద నిర్మాణంలో ఉన్న సెట్టింగ్

రాజంపేట టౌన్ : ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో ప్రొద్దుటూరు తరువాత రాజంపేట పట్టణం అమ్మవారిశాలలో దసరా ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఇక్కడి దసరా ఉత్సవాలకు వంద సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. ప్రతి ఏటా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. దసరా సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు ఆర్యవైశ్యులే కాక వివిధ సామాజిక వర్గాల ప్రజలు సైతం తమ బంధువులను ఆహ్వానిస్తారు. అందువల్ల వివిధ ప్రాంతాల్లో ఉండే బంధువులు ఇక్కడ జరిగే ఉత్సవాలను తిలకించేందుకు వస్తారు. ఈ కారణంగా నవరాత్రులు జరిగినన్ని రోజులు పట్టణంలోనే కాక చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఇళ్లు బంధువులతో కళకళలాడుతాయి.

15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

ఈ ఏడాది అక్టోబర్ 15వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. భక్తులను, ప్రజలను ఆకర్షించేలా అమ్మవారిశాల వీధి మొత్తం అలాగే ఆ వీధికి ఉన్న రెండు మార్గాల్లోను, మెయిన్ రోడ్డువైపు ఉన్న ముఖద్వారం వద్ద భారీగా అలంకరణ పనులు చేపడుతున్నారు. అమ్మవారిశాల ముఖ ద్వారం వద్ద, గాంధీ సర్కిల్‌లో, మెయిన్‌రోడ్డు వైపు భారీ సెట్టింగులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సెట్టింగులు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. వీటితోపాటు అమ్మవారిశాల వీధి మొత్తం, ఆలయంలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరణ పనులు చేపడుతున్నారు. ఇక పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాల్లో సైతం విద్యుత్ దీపాలతో అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేస్తున్నారు.

నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు

దసరా ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఈనెల 15వ తేదీ నుంచి తొమ్మిది రోజులపాటు ప్రతి రోజు రాత్రి ఎనిమిది గంటల నుంచి ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించాలి

సిద్దవటం : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను తప్పనిసరిగా ఆచరించాలని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని టక్కోలి రైతు భరోసా కేంద్రం పరిధిలోని కడపాయపల్లె గ్రామంలోని అంకిరెడ్డికి చెందిన వరి, వేరుశనగ పంటల్లో ఆకు తినే గొంగళి పురుగు నివారణకు (పచ్చ పురుగు, పొగాకు, లద్దె పురుగు) ప్రకృతి వనరులను ఉపయోగించి అగ్నాస్త్రం తయారు చేశారు. దేశీ ఆవు మూత్రం 5 లీటర్లు, 1 కిలో పచ్చి మిరప, అరకిలో వెల్లుల్లి, 5 కిలోలు వేపాకులు ముద్దగా దంచి నాలుగు పొంగులు వచ్చేంత వరకు మరగించి చల్లార్చిన తరువాత పంటలపై పిచికారీ చేయాలన్నారు. దీని వలన పెట్టుబడులు తగ్గి నికర ఆదాయం పెరుగుతందన్నారు. రసాయనిక పురుగు మందులు పిచికారీ చేస్తే ఒక సారికి రూ. 2000 ఖర్చు అవుతుందన్నారు. అదే ప్రకృతి వ్యవసాయ విధానంలో రూ. 200 ఖర్చు దాటదన్నారు. మిత్ర పురుగులు సంరక్షణ జరుగుంతుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చంద్రకళ, షారోన్, పెయ్యల వరలక్ష్మి, జనార్దన్, రైతులు పాల్గొన్నారు.

రేపు తపాలా ఉద్యోగుల సమ్మె

పెద్దతిప్పసముద్రం: కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 4న జరిగే గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయాలని ఏఐజీడీఎస్‌యూ అధ్యక్షుడు అమరనాథ్‌రెడ్డి, సెక్రటరీ శివప్రసాద్ సోమవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ రాష్ట్ర పిలుపు మేరకు గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేపడుతున్నామన్నారు. ఎనిమిది గంటల పని, సీనియర్ జీడీఎస్‌లకు సర్వీసు ఆధారంగా అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, రూ.5 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్‌తో పాటు వైద్య సదుపాయాలు అందజేయాలని తదితర డిమాండ్లపై సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు.